



## ఇల్లు వస్తుందనుకున్న



నాకు ఇందిరమ్మ ఇల్లు వస్తుందని అనుకున్న.. కానీ, జాబీతాలో పేరు లేదు. నేను పేదోడిని. రోజూ పని చేసుకుంట కుటుంబాన్ని పోషించుకుంటున్న. నా భార్య, కొడుకు, కుతురుతో కలిసి అద్దెకు ఉంటున్న. ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్న. కానీ, అర్హుల జాబితాలో నా పేరు లేదు. సొంతింటి కల నెరవేరుతుందని ఎంతో ఆశ పడ్డ. ఇల్లు నిర్మించుకునేంత స్థలం ఉన్నా మంజూరుకాలే. అధికారులు స్పందించి మంజూరు చేయించాలని వేడుకుంటున్న.

**- నౌండ్ల వేణు, కాట్నపల్లి, సుల్తానాబాద్ మండలం**

## అర్హత ఉన్నా.. సర్కారు భరోసా లేదు



నా పేరు కొయ్యడ ఐలమ్మ. నా భర్త మరణించి 20 ఏండ్లకు పై కాలం గడిచి పోయింది. నాకు ఒక కూతురు, కొడుకు ఉన్నారు. కష్టమో.. నిష్టూరమో పడి నా బిడ్డ పెళ్లి చేసినా. మాకు వ్యవసాయ భూమి లేదు. చాలా ఏళ్లుగా ఒకే రూమ్ రేకుల షెడ్డులో ఉంటూ జీవనం సాగిస్తున్నము. ప్రతి రోజు కూలీ పని చేసుకుంటేనే పూటగడవని పరిస్థితి. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు అన్ని విధాలా అర్హురాలిని. అయినా రెండు జాబితాల్లో నా పేరు రాలేదు. సర్కారు చెప్పినట్టు 2023-24 ఏడాదిలో 20 రోజులకు పైగా ఉపాధి హామీ పథకంలో పని చేశాను. మా కన్నా ఎక్కువ భూములున్న వాళ్ల పేర్లు అర్హుల జాబితాలో ఉన్నవి. గ్రామంలో మళ్లీ సర్వే చేసి మాకు న్యాయం చేయాలి.

**- కొయ్యడ ఐలమ్మ, రొంపికుంట, (కమాన్‌పూర్)**

## మాకు గుంట వ్యవసాయ భూమి లేదు



నా పేరు బూస స్వరూప, నా భర్త గట్టయ్య, మాకు ఇద్దరూ ఆడపిల్లలే. మేము శిథిలావస్థకు చేరుకున్న గూనపెంకుటిల్లులో బతుకుజీవుడా అంటూ కాలం వెళ్లదీస్తున్నం మాకు గుంట వ్యవసాయ భూమి లేదు. ఇల్లు కట్టుకునేందకు కొంత స్థలం ఉంది. నా భర్త, నేనూ కూలీ పని చేసుకుంటూ పిల్లలను సాదుకుంటున్నం. ఇందిరమ్మ ఇల్లు కోసం భూమి లేని కూలీగా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం గతేడాది ఉపాధి హామీలో 26 రోజులు పని చేశాను. సర్కార్ చెప్పినట్టుగా అన్ని విధాలా రెండు పథకాలకు అర్హులం. కానీ ఒక్క అర్హుల జాబితాలోను పేరు లేకపోవడం మమ్మలి కలిచివేసింది.

**- బూస స్వరూప, రొంపికుంట, కమాన్‌పూర్**



## కేసీఆర్‌ను కలిసిన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే

పెద్దపల్లి, జనవరి28: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ -స్నేహలత దంపతులు, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ - శైలజ దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం ఎర్రవెల్లిలో కలిసి మాట్లాడారు.

## ఇటుక బట్టీల దుమ్ముతో ప్రమాదాలు

పెద్దపల్లి టౌన్, జనవరి 28: రాఘవపూర్-రంగపూర్ గ్రామాల్లోని ఇటుక బట్టీల నుంచి వెలువడుతున్న దుమ్ము, ఊక, ఇసుక గాలికి పైకిలేచి తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగి అనేక మంది మృత్యువాత పడుతున్నారని సీపీఎం మండల కార్యదర్శి కల్లెపల్లి అశోక్ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఇటుక బట్టీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఇక్కడ సీపీఎం ఏరియా కార్యదర్శి సీపెల్లి రవీందర్, నాయకుడు మోదుంపల్లి శ్రావణ్ కుమార్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

## అవయవదానానికి ముందుకు రావడం అభినందనీయం

ఓదెల, జనవరి 28: అవయవదానానికి ముందుకు వచ్చిన యువకుడిని అదనపు కలెక్టర్ దాసరి వేణు మంగళవారం అభినందించారు. మంథని మండలం చల్లపల్లి గ్రామానికి చెందిన కొత్తకుంట నరేశ్ తన జన్మదినాన్ని పురష్కరించడానికి తన మరణాంతరం అవయవదానం చేయడానికి ముందుకు వచ్చినట్లు సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి భీష్మాచారి తెలిపారు. ఇందుకు ఏసీ వేణు అభినందించి ప్రశంసాపత్రం, ఐడీ కార్డును అందజేశారు. ఓదెలకు చెందిన మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సదాశయ ఫౌండేషన్ చేస్తున్న కృషిని కొనియాడారు. సామాజిక సేవ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలనీ, సదాశయ ఫౌండేషన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

## వ్యవసాయ పనులపై విద్యార్థులకు అవగాహన

ధర్మారం,జనవరి28: మండల కేంద్రంలోని సాయి మణికంఠ మాడ్రన్ హై స్కూల్ ఆధ్వర్యంలో వ్యవసాయ పనులపై విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. వ్యవసాయ క్షేత్రంలోకి తీసుకెళ్లి విద్యార్థులకు నాటు వేయడంపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. ఇప్పటి పిల్లలు మొబైల్ కు అలవాటు పడి, వ్యవసాయ పనుల గురించి గానీ వారి తల్లిదండ్రులు పడుతున్న కష్టాల గురించి తెలుసుకోవడం లేదన్నారు. విద్యార్థులు ఒకరోజు వ్యవసాయ క్షేత్రంలోకి వెళ్లి పనులు చేసినట్లయితే వారికి వాళ్ల తల్లిదండ్రులు ఎంత కష్టపడి పనిచేస్తున్నారో తెలుస్తుందన్నారు. పాఠశాల రెస్పాండెంట్ జైన సురేష్ కుమార్, ఎండీ రమాదేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణంలో నాణ్యత లేదని నిరసన

ఓదెల, జనవరి 28: మండలంలోని అబ్బిడిపల్లి గ్రామం నుంచి కొమిరె వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డు నాణ్యతగా ఉండడం లేదని గ్రామస్థులు మంగళవారం నిరసనకు దిగారు. ఈ రోడ్డు నిర్మాణానికి రూ.2కోట్లు సీఆర్ఆర్ నిధులు మంజూరు జరిగి పనులు ప్రారంభమైనాయి. ఏన్నో ఏళ్లుగా ఎదిరి చూస్తున్న రోడ్డు నిర్మాణం జరుగుతున్న సంతోషం కూడా ఉండడం లేదని గ్రామస్థులు ఆరోపించారు. మట్టి, కంకర పనులు జరుగుతున్న నీటితో తొక్కించడం లేదనీ, అలాగే మట్టిని కూడా సరిగా పోయడం లేదని ఆరోపిస్తున్నారు. దీంతో ఈ రోడ్డు మూన్నాళ్ల ముచ్చటగానే ఉండనుందని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు పక్కన వ్యవసాయ బావులు ఉన్న వాటిని అనుకుని రోడ్డు వేస్తున్న ఏలాంటి రక్షణ చర్యలు చేపట్టడం లేదని తెలిపారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని ఆర్ అండ్ బీ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదన్నారు. దీంతో స్థానిక మాజీ సర్పంచ్ కోమలత- శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామస్థులు మంగళవారం రోడ్డు పై నిరసన తెలిపారు. కలెక్టర్ ఈ విషయంలో స్పందించి రోడ్డు నాణ్యతగా జరిగేలా చూడాలని కోరుతున్నారు.

## లబ్ధిదారులకు న్యాయం చేయండి

రామగిరి జనవరి 28 : రత్నాపూర్‌లోని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులకు న్యాయం చేయాలని మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు ఎంపీడీవో బద్రి శైలాజరాణి కి మంగళవారం వినతిపత్రం అందచేశారు. రత్నాపూర్‌లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో 133 మంది లబ్ధిదారుల ఎంపిక చేశారని పేర్కొన్నారు. ఈ నెల 21న ముసాయిదా జాబితాలో 10 మంది పేర్లు ఉన్నాయని, తిరిగి గ్రామసభ ఈ నెల 25న జరిగిన సమావేశంలో అందులో పేర్లు తొలగించారని వివరించారు. లబ్ధిదారులకు భూమి ఉందని తొలగించినట్లు తెలిసిందన్నారు. లబ్ధిదారులకు భూమి ఇప్పించండి? లేదా అర్హులుగా గుర్తించాలని కోరారు. ప్రస్తుతం సైట్ మూసివేశారని, తిరిగి సైట్ ఓపెన్ కాగానే ఈ పథకం మంజూరు చేస్తామని ఎంపీడీవో హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ దుబ్బాక సత్యారెడ్డి, మాజీ ఎంపీటీసీ ధర్మల రాజసంపత్, బీఆర్ఎస్ ప్రధానకార్యదర్శి సందవేన కుమార్, నాయకులు కొవ్వూరు సురేష్, బోగె సతీశ్, మన్నాల రాహుల్, కెక్కర్ల మోహన్, కెక్కర్ల రాజేశ్వరి, కేశవేన మల్లేశ్, తొగరు అనిల్ పాల్గొన్నారు.

## మహాసభకు తరలిరావాలని డప్పు చాటింపు

కోల్‌సిటీ, జనవరి 28: ఫిబ్రవరి 7న హైదరాబాద్‌తలో తలపెట్టిన 'వేయి గొంతులు-లక్ష డప్పులు' సాంస్కృతిక మహాసభకు తరలిరావాలని కోరుతూ మాదిగ ఐక్య సమితి నాయకులు మంగళవారం డప్పు చాటింపు వేశారు. ఈమేరకు గోదావరిఖని రాజేష్ థియేటర్,జై భీం కాలనీ, బస్టాండ్ కాలనీ తదితర ప్రాంతాలలో మాదిగ ఐక్య వేదిక నాయకులు ఆసంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాడవాడనా ఇంటింటికి వెళ్తూ డప్పులు కొడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు కోరుతూ తలపెట్టిన ఈ మహాసభకు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కోటగిరి పాపయ్య, ఉప్పులేటి పర్వతాలు, కొత్తపల్లి దుర్గాప్రసాద్, వడ్లూరి శ్రీనివాస్, సంతోష్ మహారాజ్, దాసారపు కుమార్, డప్పు కళాకారుడు దాసరి ఎల్లయ్య, పోశం, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.


SUPER HIT...




PVR ఆర్.కె - బంజారాహిల్స్ 4.55PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.40PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.55PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 1.00PM
PVR గలేరియా - పంజాగుట్ట 7.55PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.00PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.55PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 1.35PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 4.30PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 7.05PM
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 10.40PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.15PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 2.30PM
INOX సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ 4.00PM
INOX అశోక ఏ/సి - వై.జంక్షన్ 1.40PM
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 2.40PM
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 1.15PM
Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 1.15PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.55PM
Cinépolis సుధ - శాలిబండ 2.10PM
Cinépolis టిఎన్ఆర్ ఏ/సి - కొంపల్లి 4.20,11.00PM
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 1.35PM
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 1.00PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 12.00PM
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.35PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.25,10.30PM
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 1.40PM
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45AM
AMB ఎఎంబి - గచ్చిబౌలి 1.05PM
ఎఎఎ - అమీర్‌పేట్ 10.00,7.40PM
లక్ష్మీకళ - మూసాపేట్ 2.30PM
సినీప్లానెట్ ఏ/సి - కొంపల్లి 10.40PM
AMR ఎఎంఆర్ - మౌలాలి 10.40AM
మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.30PM
మిరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 4.40PM
మిరజ్ సినిమాస్ - చందానగర్ 10.30PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.20PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 4.20PM
ASIAN సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.25,7.35PM
జెపి ఏ/సి - చందానగర్ 1.45,10.40PM

పివిఆర్ యస్2 - వరంగల్
పివిఆర్ వేణుమాల్ - నిజామాబాద్
పివిఆర్ జీవన్ రెడ్డి - ఆర్మూర్
ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
ఆర్ఆర్ శ్రీనివాస - కరీంనగర్
ఎబిఆర్ సినిమాస్ - కరీంనగర్
విట్రోస్ ఏ/సి - మిర్యాలగూడ
SVC జెమిని - మంచిర్యాల
SVC వెంకటేశ్వర - గద్వాల్
మిరజ్ ఏ/సి - రాయచూర్